మీ రుణం తీర్చుకోలేనిది..

- కృతజ్ఞత యాత్రలో ఎమ్మెల్యే వివేకానంద్

ఎమ్మెల్యే వివేకానంద్‌ను గజమాలతో సత్కరిస్తున్న బతుకమ్మ బండకు చెందిన మహిళలు

దుండిగల్, జనవరి 29: తనను రికార్డుస్థాయి మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉండి, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. గాజులరామారం (సర్కిల్) డివిజన్ పరిధిలోని బతుకమ్మ బండలో సోమవారం ఆయన కృతజ్ఞత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనకు నియోజకవర్గం ప్రజలు 85,576 ఓట్ల ఆధిక్యత కట్టబెట్టి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపారని పేర్కొన్నారు. ఏమిచ్చినా నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. తనకు అఖండ విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకే నియోజకవర్గంలో కృతజ్ఞత యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ బండకు విచ్చేసిన ఎమ్మెల్యే వివేకానంద్‌కు స్థానికుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజు, అడ్వకేట్ కమలాకర్, నవాబ్, ఇబ్రహీం, ఆంజనేయులు, మూసాఖాన్, మురళీ, శ్రీనివాస్, ప్రసాద్, చిన్నా, చౌదరి, మహేశ్, నారాయణతో పాటు బతుకమ్మ బండ బీఆర్ఎస్ నేతలు చెట్ల వెంకటేశ్, మంజుల, గొలుసుల యాదగిరి, మల్లేశ్, శివప్ప, చందన, అనిత తదితరులు పాల్గొన్నారు.

యలమర్తి అనురాధకు సన్మానం

యలమర్తి అనురాధను సన్మానిస్తున్న ప్రముఖులు

అల్లాపూర్, జనవరి 29: ప్రముఖ రచయిత్రి యలమర్తి అనురాధను తెలుగు కావ్యమధనము-సాహితీ బృందము ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా పూసపాటి సూర్యకుమార్ జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చెరుపల్లి గంగావతి, పణతుల వరలక్ష్మి, తోట రాజేశ్వరి, సాయి పాల్గొన్నారు.

మల్లు రవికి శుభాకాంక్షలు

ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా బాధ్యలు చేపట్టిన మల్లు రవికి కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్‌రెడ్డి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సంజీవరావు, అరవింద్‌రెడ్డి, చున్నూ పాషా తదితరులు పాల్గొన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ,జనవరి 29

ప్రజా సమస్యలు పరిష్కరించండి

కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణను కలిసిన గాజులరామారం డివిజన్ బీఆర్ఎస్ నేతలు

దుండిగల్, జనవరి 29: దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణను నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రజలు సోమవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద కలిశారు. ఈ సందర్భంగా తమ తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

ఘనంగా మల్లన్న జాతర

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వివేకానంద్

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

దుండిగల్, జనవరి 29: బౌరంపేటలోని శ్రీ రేణుకాఎల్లమ్మ, భ్రమరాంభికా సమేత మల్లికార్జున స్వామి (మల్లన్న) జాతర సోమవారం వైభవంగా జరిగింది. ఆయా ఆలయాలను గ్రామానికి చెందిన ప్రజలు, భక్తులు సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు బుచ్చిరెడ్డి, మన్నే శేఖర్, మన్నే బాలరాజుతో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయండి: ఎమ్మెల్యే గాంధీ



కూకట్‌పల్లి జడ్జీ అభిలాష అభినవ్‌తో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు

మియాపూర్, జనవరి 29 : కూకట్‌పల్లి నూతన జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారిణి అభిలాష అభినవ్‌ను కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి, దొడ్ల వెంకటేశ్ గౌడ్, నార్నె శ్రీనివాస్ రావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావుతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సోమవారం ఆమె కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా జడ్జీని శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జోన్ పరిధిలోని పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. పార్కుల సుందరీకరణ, రహదారుల మరమ్మతు పనుల వేగం పెంచాలని ఎమ్మెల్యే సూచించారు.

ఎమ్మెల్యేను కలిసిన గోకుల్ ప్లాట్స్ వాసులు

మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ వాసులు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని సోమవారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. కాలనీలోని సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, శివాజీ , సంజీవరెడ్డి, దుర్గారావు, ప్రకాశ్‌రెడ్డి, పంతులు, దేవా, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్ రెడ్డి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైన కోదండ రామ్‌కు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ (ఆర్ యూపీపీ-టీ) రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ అబ్దుల్లా పుష్పగుచ్ఛాన్ని అందించి, శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి వి.ఎస్.ఎస్. శర్మ, సాబీర్ పాషా, రోహిత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 29

అర్బన్ క్లాప్ కంపెనీ ఎదుట మహిళా ఉద్యోగుల ధర్నా

మాదాపూర్, జనవరి 29: మాదాపూర్ జైహింద్ ఎన్‌క్లేవ్‌లోని అర్బన్ క్లాప్ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగులు, మేనేజ్‌మెంట్ మధ్య కొన్ని రోజులుగా వాగ్వాదం జరుగుతోంది. కంపెనీ ఉద్యోగులకు సరిగా జీతాలు చెల్లించకుండా మేనేజ్‌మెంట్ ఇబ్బందులకు గురిచేస్తున్నదంటూ మహిళా ఉద్యోగులు ఆరోపించారు. ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ సంస్థ ఎదుట సోమవారం ధర్నాకు దిగారు. ఈ క్రమంలోనే కంపెనీలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారని పేర్కొంటూ మేనేజ్‌మెంట్ తెలిపినట్టు పోలీసులు తెలిపారు. మహిళలు ఫిర్యాదు చేసినట్లయితే మేనేజ్‌మెంట్‌పై చర్యలు తీసుకుంటామని పోలీసులు పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన బీఆర్ఎస్ నేతలు, స్థానిక సంక్షేమ సంఘాల ప్రతినిధులు

దుండిగల్, జనవరి 29: ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువజన సంఘాలు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద సోమవారం కలిశారు. ఈ సందర్భంగా తమ తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్సీ తెలిపారు. అనంతరం సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

ప్రజావాణిలో 38 ఫిర్యాదులు

కూకట్‌పల్లి ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జడ్జీ అభిలాష

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 29 : కూకట్‌పల్లి జోన్ పరిధిలో నిర్వహించిన ప్రజావాణిలో 38 ఫిర్యాదులు వచ్చినట్లు జడ్జీ అభిలాష తెలిపారు. మూసాపేట సర్కిల్‌లో 5 ఫిర్యాదులు, కూకట్‌పల్లి సర్కిల్‌లో 1, కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో 3, గాజులరామారం సర్కిల్‌లో 12, అల్వాల్ సర్కిల్‌లో 4, కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో 13 ఫిర్యాదు అందినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదులన్నింటినీ పరిశీలించి వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కుత్బుల్లాపూర్-

గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో..

కుత్బుల్లాపూర్, జనవరి 29: కుత్బుల్లాపూర్- గాజులరామారం జంట సర్కిళ్ల పరిధి కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యలపై ఏర్పాటు చేసిన ప్రజవాణిలో పలు ఫిర్యాదులు అందాయి. జంట సర్కిళ్ల డీసీలు మల్లారెడ్డి, నర్సింహాలు పలు సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. గాజులరామారం సర్కిల్ పరిధిలో 12 సమస్యల్లో ఇంజినీరింగ్- 6, టౌన్‌ప్లానింగ్-3, టాక్స్‌లో 3, కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం పరిధిలో వచ్చిన 3 సమస్యల్లో ఇంజినీరింగ్, యూబీడీ, ఎలక్ట్రికల్ సమస్యలపై ఫిర్యాదులందాయి. ఈ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

చందానగర్‌లో..

మియాపూర్, జనవరి 29 :చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పలు అంశాలపై ఫిర్యాదులందాయి. హఫీజ్‌పేట డివిజన్ పరిధిలోని వైశాలీనగర్‌లో ఈర్ల చెరువు స్థలం బఫర్ జోన్‌లో తగిన తనిఖీలు చేయకుండానే ఓ భవనానికి అనుమతులిచ్చారని, దీంతో అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని ఫిర్యాదు అందింది. మియాపూర్ ఆల్విన్ కాలనీ, ఇంద్రారెడ్డి కాలనీలో సత్యనారాయణ కేవలం రెండు అంతస్తుల నిర్మాణానికి అనుమతులు తీసుకుని.. ఐదు అంతస్తులు ఎటువంటి సెట్ బ్యాకులు లేకుండా నిర్మిస్తున్నారని ఫిర్యాదు చేశారు. మదీనాగూడ విజ్ఞాన్ పాఠశాల సమీపంలో అనుమతులకు భిన్నంగా చేపట్టిన నిర్మాణంపైనా, హుడా లే అవుట్‌లో పార్కు స్థలంలో నిర్మాణంపై, ఇంటి పన్ను ముదింపుపై మరొకరు ఫిర్యాదు చేశారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకుంటామని డీసీ వంశీ కృష్ణ తెలిపారు.

కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల కార్యాలయంలో సమస్యలపై ఫిర్యాదులను స్వీకరిస్తున్న గాజులరామారం డీసీ మల్లారెడ్డి

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 29 : టమాట రూ.19, వంకాయ 13, బెండకాయ 40, పచ్చిమిర్చి 45, బజ్జి మిర్చి 35, కాకరకాయ 38, బీరకాయ 40, క్యాబేజి 21, ఫ్రెంచ్ బీన్స్ 35, క్యారెట్ 18, కాలీఫ్లవర్ 15, దొండ 28, చిక్కుడు 23, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 17, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీరా 21, దోసకాయ 21, సొరకాయ 9, పొట్లకాయ (1) 13, కందగడ్డ 55, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 20, చింతకాయ 45, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 55, ముళ్లంగి (1) 4 నుంచి 6, మొరంగడ్డ 23, గుమ్మడికాయ 23, నిమ్మకాయలు(12) 32 నుంచి 36, మునగకాయ(1) 10 నుంచి 12, పచ్చి బఠాని 45, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 280, అల్లం 140, వెల్లుల్లి 320, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

ఫిబ్రవరి14న

తాండ్రకుమార్ వర్ధంతి

మియాపూర్, జనవరి 29 : కమ్యూనిస్టు నాయకుడు తాండ్రకుమార్ రెండో వర్ధంతి ఫిబ్రవరి 14న నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంసీపీఐ(యు) గ్రేటర్ నాయకుడు మైదం శెట్టి రమేశ్ కోరారు. మియాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని, ఇందుకు నిరసనగా మియాపూర్ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ప్రతినిధులు హాజరు అవుతారని రమేశ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో కరెంటు కోతలు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 29 : కేపీహెచ్‌బీ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో మంగళవారం అంతరాయం ఏర్పడుతుందని ఏఈ విద్యాసాగర్ ఓ ప్రకటనలో తెలిపారు.

వసంతనగర్‌లో..

మరమ్మతుల నేపథ్యంలో వసంతనగర్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సత్యవాణి ఓ ప్రకటనలో తెలిపారు.

బాలాజీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

బాలాజీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శంకర్ ఓ ప్రకటనలో తెలిపారు.

వేమన వీకర్ సెక్షన్ సబ్ స్టేషన్..

కొండాపూర్, జనవరి 29 : వేమన వీకర్ సెక్షన్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులతో మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

మాదాపూర్‌లో..

మాదాపూర్, జనవరి 29: ఫీడర్ మరమ్మతుల కారణంగా మంగళవారం మాదాపూర్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు.

పార్టీ నేతలు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- 3న నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 29 : కూకట్‌పల్లి ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్‌లో ఫిబ్రవరి 3వ తేదీన కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నామని, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పాల్గొనే ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో చేసిన అభివృద్ధి, పేదలకు అందిన సంక్షేమ ఫలాలు ప్రజలు ఎప్పటికీ మరచిపోరన్నారు. ప్రభుత్వం లేకున్నా.. బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూకట్‌పల్లి నుంచి భారీ మెజార్టీని అందించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మూడో తేదీన నిర్వహించే సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మంత్రి కేటీఆర్ సూచనలు చేయనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలంతా ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో కో ఆర్డినేటర్ సతీశ్ అరోరా, కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్‌రెడ్డి, ముద్దం నర్సింహ యాదవ్, పండాల సతీశ్‌గౌడ్, మహేశ్వరీ శ్రీహరి, సబీహా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబూరావు, తూము శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేవునికుంట చెరువును కాపాడాలి

శేరిలింగంపల్లి, జనవరి 29: గోపన్‌పల్లి గ్రామంలోని దేవునికుంట (మేళ్ల చెరువు) అలుగుభాగంలో అడ్డుగా చేపడుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారులకు సోమవారం ప్రజామిత్ర స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రవీంద్ర ప్రసాద్ దూబే వినతి పత్రం ఇచ్చారు. గోపన్‌పల్లి సర్వే నంబర్ 22లో విస్తరించి ఉన్న దేవునికుంటలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలతో సహజ ఆనవాళ్లు కోల్పోతున్నదని, అలుగు నీరు సహజంగా పారకుండా అడ్డంగా కొందరు నిర్మాణదారులు బహుళ అంతస్తుల నిర్మాణం చేపడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. సదరు నిర్మాణ దారులపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని, చెరువుని కబ్జాల నుంచి కాపాడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

నిర్మాణ వ్యర్థాల అక్రమ డంప్‌ను నియంత్రించాలి

పారిశుధ్య సిబ్బందితో సమావేశంలో డీసీ వంశీకృష్ణ

మియాపూర్, జనవరి 29 : నిర్మాణ వ్యర్థాల అక్రమ డంప్‌ను పూర్తి స్థాయిలో నియంత్రించాలని చందానగర్ డీసీ వంశీకృష్ణ పేర్కొన్నారు. చందానగర్ సర్కిల్ పరిధిలో పారిశుధ్య పురోగతిపై వైద్యాధికారి డాక్టర్ కార్తీక్, ఎస్ఎఫ్ఏలతో డీసీ వంశీకృష్ణ సోమవారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతలో నిర్మాణ వ్యర్థాల నియంత్రణ ప్రధానమన్నారు. హైటెక్ సిటీ బ్రిడ్జి కింద నిర్మాణ వ్యర్థాల డంపింగ్ కోసం కేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిర్మాణదారులు, ప్రజలలో దీనిపై అవగాహన కల్పించి వినియోగించుకునేలా చూడాలన్నారు. అక్రమంగా రహదారుల పక్కన డంప్ చేస్తే గరిష్టంగా రూ. లక్ష ఫైన్‌తో పాటు వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. బస్తీల్లో చెత్త కుప్పలు లేకుండా చేయాలని, పూర్తి స్థాయిలో గార్బేజ్ పాయింట్లను ఎత్తివేయాలని, పారిశుధ్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలన్నారు. చెత్త సేకరణ ఆటోల పనితీరు మరింత మెరుగుపడాలని డీసీ సూచించారు.

మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసాగుతున్న నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో - గాంధీ బుణాకర్ మేళలో భాగంగా సోమవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలో పలువురు నృత్యకారులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రదర్శనలో నాట్య ప్రేరణ స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ గురువు శరత్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ఆద్యాంతం ఆకట్టుకున్నారు.

– కొండాపూర్, జనవరి 29

చేతి వృత్తుల బలోపేతానికి

పీఎం విశ్వకర్మ పథకం

సదస్సులో మాట్లాడుతున్న ఎంఎస్ఎంఈ అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ చంద్రశేఖర్

బాలానగర్, జనవరి 29 : చేతి వృత్తుల వారి కోసం పీఎం విశ్వకర్మ యోజన పథకం అందుబాటులోకి వచ్చిందని ఎంఎస్ఎంఈ అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ డి.చంద్రశేఖర్ తెలిపారు. బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎంఎస్ఎంఈలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన వర్గాల కోసం పీఎం విశ్వకర్మ పథకం పేరిట రూ.15 వేల కోట్లు ఇటీవల కేంద్ర ప్రభుత్వం కేటాయించినట్లు పేర్కొన్నారు. చేతి వృత్తులను బలోపేతం చేయడానికి ఈ పథకం దోహదపడుతుందన్నారు. చేతి వృత్తులపై ఆధారపడి పనిచేసే వారికి ఆర్థిక, సాంకేతిక, నైపుణ్యాభివృద్ధి, మార్కెటింగ్ ఎంఎస్ఎంఈ చేయూతనందిస్తుందన్నారు. ఈ పథకంలో భాగంగా 18 సాంప్రదాయ వ్యాపారాలు నిర్వహించుకోవడానికి వీలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ ఎంవీ సుధీర్‌కుమార్, స్కిల్ డెవలప్‌మెంట్ రీజినల్ డైరెక్టర్ టీవీఎస్ ఉపేంద్రరావు, కార్మిక ఉపాది మంత్రిత్వశాఖ అసిస్టెంట్ కమిషనర్ అభినవ్ తివారీ, మేడ్చల్ లీడ్ బ్యాంక్ సీనియర్ జిల్లా లక్ష్మీకాంతరెడ్డి, జిల్లా సీఎస్‌సీ మేనేజర్ ప్రమోద్ రెడ్డి, మెప్మా ప్రతినిధి పద్మ, విశ్వకర్మలు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is hereby informed to the general public that my client is intending to purchase an open plot admeasuring 3630 sq. yards situated in Survey No. 105/E of Kompally Municipality, Dindigal Mandal, Medchal Malkajgiri District from Sri Konijeti Harsha and Sri Nukala Venkata Venu Gopal Rao. If, anybody/firm/ company/ society has got any objection with regard to title and possession the same shall be communicated to the following address in writing only, along with supporting documents address within a period of 7 days from the date of publication. The objections sent after the stipulated time will not be entertained. If no objections are received, my client shall proceed with the transaction.

Dated: 29.01.2024
Place: Hyderabad

KOTHAPALLI SAI SRI HARSHA
Advocate
Plot No.23, Flat No.A2, 1st Floor, Maitri Bhavan, Banjara Hills, Road No. 3, HYDERABAD-500 004.
Cell: 9100523162